# దేశ రాజధాని ఢిల్లీ లో ఏపిసిసి ఓబిసి స్టేట్ చైర్మన్ శొంఠి నాగరాజు ర్యాలీ




విజయవాడ లక్ష్యం న్యూస్ జూలై 26 : ఐక్య భారతం %-% సామాజిక న్యాయం %-% జనగణన హక్కు కోసం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన "ఓబీసీ భాగిదారీ న్యాయ సమ్మేళనం" న్యూఢిల్లీ టాకోట్రా స్టేడియంలో ఈరోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఓబీసీ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ఓబీసీ విభాగం చైర్మన్ శొంఠి నాగరాజు గారు నేతృత్వం వహించి, మొత్తం 26 జిల్లాల ఓబీసీ చైర్మన్లు, నాయకులతో కలిసి గణంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన నేతలు ముందుగా ఒక ర్యాలీని నిర్వహిస్తూ టాకోట్రా స్టేడియం వరకు పరేడ్ చేశారు. ఆపై జరిగిన సమావేశంలో జాతి జనగణన (కాస్ట్ సెన్సస్), 50% రిజర్వేషన్ పరిమితిని తొలగింపు, ఓబీసీ రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కుల సాధన వంటి ముఖ్యమైన అంశాలపై చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు, రాహుల్ గాంధీ గారు హాజరై కీలక అభిప్రాయాలు వెల్లడించారు. వారు మాట్లాడుతూ, ఓబీసీ లు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నా, వారికి న్యాయం జరగలేదని, కాబట్టి పార్టీ స్థాయిలో మరియు పాలన వ్యవస్థలో వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలన్నదే కాంగ్రెస్ సంకల్పమని తెలిపారు. శొంఠి నాగరాజు మాట్లాడుతూ, "వైస్ షర్మిల నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ ఓబీసీ విభాగం దేశవ్యాప్తంగా గౌరవంగా నిలబడుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణం. కాస్ట్ సెన్సస్, విద్య, ఉద్యోగాల్లో న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం మా పోరాటం కొనసాగుతుంది. ఈ దిశగా ఈ సమ్మేళనం ఒక శుభారంభం." ఈ సమ్మేళనంలో ఏఐసీసీ ఓబీసీ విభాగ జాతీయ చైర్మన్ అనిల్ జైహింద్ గారు మాట్లాడుతూ, "ఒక్కొక్క రాష్ట్రంలో ఓబీసీ నేతల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణలు చేపట్టబోతున్నాం" అని వెల్లడించారు.

# బొటజ్ రోబోటిక్స్ అండ్ కోడింగ్ 6వ ఒలింపియాడ్: యువతకు సాంకేతిక విద్యపై అవగాహనా మరియు పోటీలు





బొటజ్ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ స్టేట్ మాస్టర్ ఫ్రాంచైజీ రెయినా టెక్నాలజిస్ వారు హోటల్ స్వమ్ గ్రాండ్, హైదరాబాద్ లో %వా%'బొటజ్ రోబోటిక్స్ అండ్ కోడింగ్ 6వ ఒలింపియాడ్ ఘనంగా ప్రారంభించి, యువతకు సాంకేతికతలో నూతన అవకాశాలను అందించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. స్నేహల్ కారియా, సీఈఓ %వా%'బొటజ్ గ్లోబల్ మాట్లాడుతూ, "ఈ తరుణంలో, చిన్న వయసులోనే రోబోటిక్స్ మరియు ఎయి వంటి సాంకేతిక విద్యను అందించడం నిజంగా అభినందనీయమైనది. ఈ కోర్సులు నేటి దశలో అత్యంత అవసరమైనవి, మరియు ఈ తరగతులు పిల్లలలో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి" అని అన్నారు. వారు యువతకు ప్రేరణ ఇస్తూ, ఈ రంగాలలో నైపుణ్యాలను పెంపొందించే ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నారు.
రెయినా టెక్నాలజిస్ చైర్మన్ డా. నారు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచం మొత్తం ఈ ఆధునిక సాంకేతికతో నే ముడిపడిఉన్నాదని భవిషత్తు లో మాములు ఉద్యోగాలు అన్ని ఆర్టిఫిషల్ ఇంటిలెజెన్స్ సహాయం తో జరుగుతాయని కాబట్టి విద్యార్థులు రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషల్ ఇంటిలెజెన్స్ లాంటి టెక్నాలజీస్ లో నైపుణ్యాలను పుణికి పుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.
రాధికా తుమ్మల, ప్రిన్సిపాల్ హిందూ పబ్లిక్ స్కూల్ తమ ప్రసంగంలో, మన రోజు వారీ జీవిత విధానం లో ఈ రోబోటిక్స్ టెక్నాలజీ మమైకం అయి ఉన్నదని, మనం వాడే ప్రతి వస్తువులోను, ప్రతి పనిలోనూ మనకు తెలియకుండా నే ఈ టెక్నాలజీ తో ముడిపడిఉన్నామని, ఇటువంటి సాంకేతిక విద్యను చిన్న వయసులోనే అందించే పనికి పూనుకున్న రెయినా యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే విద్యార్థులు మరియు తల్లి తండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి పిల్లలని భవిషత్తు సవాళ్ళను ఎదుర్కునేనేందుకు దీటుగా తయారుచేయాలని పిలుపునిచ్చారుఈ సంవత్సరపు ఒలింపియాడ్ ముఖ్యాంశాలు: ఇన్నోవేటివ్ కేటగిరీ: సృజనాత్మక రోబోటిక్స్ పరిష్కారాలను రూపొందించి ప్రదర్శించే అవకాశం. కోడ్-ఆ-థాన్: ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను పరీక్షించడానికి మరియు నూతన కోడింగ్ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి పోటీ.
ప్రతి విభాగంలో విజేతలను "చాంపియన్" గా గౌరవించగా, రన్నర్-అప్ లకు పురస్కారాలు ఇవ్వబడ్డాయి.
ఈ పోటీలకు నిహారిక పడాల, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్సీర్ ఓయ్సి డాక్టర్ ప్రియంవదా అసిస్టెంట్.ప్రొఫైల్ నారాయణమ్మ ఇంజిగ్ కాలేజీ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు
పోటీలకు 200 కంటే ఎక్కువ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ఫ్రాంచైజీ డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ డాక్టర్ నారు శ్రీనివాస రెడ్డి, బిజినెస్ హెడ్ %వీ%. శ్రీకాంత్,. సింప్లిసియో మెనజెస్, బిజినెస్ హెడ్,%వా%'బొటజ్ గ్లోబల్, సేవి, టెక్నికల్ మోడరేటర్ గుల్షన్, నితిన్, రామ, నందిని, టెక్నికల్ డైరెక్టర్ అమర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు బాధ్యత గల పౌరులుగా ఎదగాలి.. ఎస్ ఐ టి శివరామకృష్ణ






యడ్లపాడు జులై 26 (లక్ష్యం న్యూస్): నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు మరియు ట్రాఫిక్ నియమాలపై ఎస్సై టి శివరామకృష్ణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, ఆరోగ్యానికి కలిగే హానులు, భవిష్యత్తుపై వచ్చే ప్రభావం వంటి అంశాలపై వివరణ ఇచ్చారు. యువతలో డ్రగ్స్ కి దూరంగా ఉండేలా స్పష్టమైన సందేశం అందించారు.
అలాగే, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ %-% సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఓటీపీ/షేర్డ్ పాస్వర్డ్స్, ఫేక్ లింక్స్ ద్వారా మోసాలు ఎలా జరుగుతున్నాయో తెలియజేశారు. ఆన్‌లైన్ లో తమ వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని హెచ్చరించారు.
ట్రాఫిక్ నియమాలపై మాట్లాడుతూ, చిన్న వయస్సులో ద్విచక్రవాహనాలు నడపడం ప్రమాదకరమని, హెల్మెట్ ధరించాలనే తప్పనిసరి నియమాన్ని పాటించాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన కలిగించడంతోపాటు, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రూల్స్ పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుకూరి సృజన, స్కూల్ కరస్పాండెంట్ పోపూరి వెంకటేశ్వర్లు( చిన్న) ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులలో చట్టాలపై అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్ లో వారు బాధ్యత గల పౌరులుగా ఎదగాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఎస్ ఐ శివరామకృష్ణ పేర్కొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

### శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య

### అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలి

### కలెక్టర్ జె వెంకట మురళి




చీరాల జులై 26 ( లక్ష్యం న్యూస్) ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య అన్నారు. శనివారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సమావేశంలో ముందుగా కుప్పడం చీరకు అంతర్జాతీయ అవార్డు రావడంపై నేతన్నలను అభినందించారు. భవిష్యత్తులో చీరాల చేనేతలు మరింతగా రాణించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఇదే క్రమంలో సమావేశంలో పి యం సూర్యగర్, పి ఫోర్ అమలుపై బ్యాంకర్లు, విద్యుత్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఏదేమైనా ఆగస్టు 15 నాటికి కనీసం వెయ్యి మందికి పీఎం సూర్యగర్ పథకం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇదే క్రమంలో పి ఫోర్ పథకంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మార్గదర్శకులును గుర్తించి బంగారు కుటుంబాలను ఆదుకోవాలని అందుకు అవసరమైన చర్యలు కూడా చేపట్టాలని అధికారులకు సూచించడం జరిగింది. సమావేశానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచించిన మాదిరిగా చేనేతల అభివృద్ధికి అవసరమైన పథకాలు, పి ఎం సూర్యఘర్, పీ, ఫోర్ పథకం అమలుకు అధికారులు సహకరించాలని అన్నారు. పథకాల అమలులో అడ్డంకులు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ అధికారులకు హామీ ఇచ్చారు. ఏదేమైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలను తప్పక అమలు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే కలెక్టర్ చేతులు మీదుగా 30 మహిళా సంఘాలకు రూ.6 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులను పంపిణీ చేశారు. కుప్పడం చీర కు వచ్చిన అవార్డును కలెక్టర్ చేనేతలకు అంకితమిచ్చారు. బాపట్ల, చీరాల, ఓడరేవు, సూర్యలంక ప్రాంతాల్లో అంతర్జాతీయ చేనేత స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. చేనేతల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం 26 ఎకరాలలో హ్యాండ్లూమ్ పార్క్‌కు అంగీకారం తెలిపినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈనాటి సమావేశంలో ఇంకా మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, ఏఎంసి చైర్మన్ కౌతవరపు జనార్దన్, అన్ని శాఖలకు చెందిన అధికారులు మరియు స్థానిక తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా బంధు ప్రగడ కోటయ్యకు ఘన నివాళులు



**మంగళగిరి లక్ష్యం న్యూస్ జులై 26::** చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం ఎన్నో సహకార సంఘాలను నెలకొల్పి, చేనేత ప్రజల-కార్మికుల ప్రయోజనాల కోసం అహరహం కృషి చేసిన పోరాట యోధుడు ప్రజా బంధు ప్రగడ కోటయ్య అంటూ, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ కొనియాడారు. జూలై 26వ తేదీ ప్రగడ కోటయ్య జన్మదినం సందర్భంగా, స్థానిక మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో పలువురు బీసీ నాయకులు, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి-కేక్ కట్ చేసి- స్వీట్లు పంచుకుంటూ, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారేపల్లి మాట్లాడుతూ గుంటూరు జిల్లా నిడుబ్రోలు గ్రామంలో, 1915 జూలై 26వ తేదీన ప్రగడ కోటయ్య జన్మించారన్నారు. తన తుది శ్వాస వరకు బడుగు బలహీన వర్గాల, ముఖ్యంగా చేనేత కార్మికుల సంక్షేమం-అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా మరోసారి రాజ్యసభ సభ్యునిగా పేదలు-బడుగులు-చేనేతల అభ్యున్నతికి చట్టసభలలో పోరాడారన్నారు. దేశంలోని చేనేత ప్రజల సంక్షేమం-చేనేత కార్మికుల సమస్యలు- చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం నిరంతరం తపించి, ప్రభుత్వాలతో పోరాడిన యోధుడు ప్రగడ కోటయ్య అన్నారు. వారి ఆశయాలను-లక్ష్యాలను సాధించేందుకు బడుగు-బలహీన వర్గాల ప్రజలందరూ-ముఖ్యంగా యువత ఐక్యంగా కృషి చేయాలని మహేష్ పిలుపునిచ్చారు. ఇంకా పలువురు బిసి మరియు చేనేత నాయకులు చేనేతలకు అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తూ, ప్రగడ కోటయ్యకు ఘన నివాళులర్పించారు.

## ఏ.కే.యూ పీ.జీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల...



ఒంగోలు లక్ష్యం న్యూస్ జులై 26 ::ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం పరిధిలో గల పీ.జీ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబందించి మొదటి సెమిస్టర్ పరీక్షలు వ్రాసిన విద్యార్థుల ఫలితాలను ఏ.కే.యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరులు శుక్రవారం సాయంత్రం లాంచనంగా విడుదల చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 1025 మంది విద్యార్థులు నమోదు కాగా, వారిలో 932 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 752 మంది విద్యార్థినీ, విద్యార్థులు 80.7 శాతం మేరకు పాసైనట్లు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు విలేకర్లకు తెలియ జేశారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ స్థాయిలోనూ, ఆయా కళాశాల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, సి.ఈ. ప్రొఫెసర్ జి. సోమశేఖర తదితరులు హృదయ పూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సి.ఈ ప్రొఫెసర్ సోమ శేఖర, ఏ.సి.ఈ. డాక్టర్ ఏ. భారతీ దేవి, పీ.జీ కో ఆర్డినేటర్ (నాన్ కాన్ఫిడెన్షియల్ ) డాక్టర్ ఆర్.శ్రీనివాస్, పరీక్షల విభాగం పర్యవేక్షకులు సూడా శివరామ్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సంఘం అధ్యక్షుడు మురాల వాసుదేవ్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా అనాధ పిల్లలకు అన్నదానం



కొల్లూరు లక్ష్యం న్యూస్ జులై 26::గుంటూరు జిల్లా: తెనాలి టౌన్ కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేమూరు నియోజక వర్గ బీసీ సంఘం అధ్యక్షుడు మురాల వాసు దేవ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా, వారి సహకారం తో తెనాలి కటేవరం కాలవకట్ట వెంబడి నివసిస్తున్న అనాథ పిల్లలకు 50 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పిల్లల సమక్షంలో వాసుదేవ్ గౌడ్ కేక్ కట్ చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వాహకులకు వేమూరు నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు మురాల వాసు దేవ్ గౌడ్ చదువుకుంటున్న కొంతమంది పిల్లలకు ఉచితంగా పుస్తకాలు పెన్నులు నావంతు సాయంగా చేస్తాను అని తెలుపుతూ , కార్తిక్ ని అభినందించారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు ఏమినెని నాగవేణి, హేచ్ ఆర్ సి బాపట్ల జిల్లా సభ్యులు, వై శ్రీనివాసరావు, లుక్కా సుబ్బారావు సోమరౌతు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు...

## సిపిఐ వినుకొండలో జరిగే తుదియ మహాసభలను జయప్రదం చేయండి




అమరావతి లక్ష్యం న్యూస్ జులై 26::భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వినుకొండలో జరిగే పల్నాడు జిల్లా తుదియ మహాసభలను జయప్రదం చేయండి అమరావతి మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో మహాసభ పోస్టుల ఆవిష్కరణ జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి భైరవ పట్టణ రామకృష్ణ సిపిఐ పెద్దకూరపాడు ఏరియా కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు గారు అమరావతి మండలం సిపిఐ కార్యదర్శి చెన్నకేశవ గారు క్రోసూరు మండలం పోతుగంటి నాగేశ్వరావుఅచ్చంపేట మండలం సిపిఐ కార్యదర్శి షేక్ మస్తాన్ బుజ్జి బెల్లంకొండ సిపిఐ మండల కార్యదర్శి వెంకట్రావు పెద్దకూరపాడు మండలం సిపిఐ కార్యదర్శి నాగుల్ మీరా తదితరులు పాల్గొని ఆగస్టు 7,8 తేదీల్లో ఈ మహాసభను జయప్రదం చేయవలసిందిగా కోరారు

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO